నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
శనివారం 1 జూలై 2023

2012 ఏప్రిల్ 11న ఏ దేశంలో సంభవించిన భూకంపం వల్ల తూర్పు తీర ప్రాంతంలోని 28 దేశాల్లో సునామీ హెచ్చరికలకు దారి తీసింది?

ఇండోనేషియా

భారతదేశంలోని తూర్పుతీర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు ఏ రోజున సంభవించాయి?

11-4-2012

సైక్లోన్ అనే మాట ఏ భాషా పదం నుంచి వచ్చింది?

గ్రీకు

# కేంద్ర విజిలెన్స్ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

## పాలిటీ

**16. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం గురించి సరైనది?**
1) జమ్మూకశ్మీర్ మంత్రి మండలిలో శాసనసభలోని మొత్తం సభ్యుల్లో 10 శాతం మించరాదు
2) జమ్మూకశ్మీర్ మంత్రి మండలిని ముఖ్యమంత్రి సలహా మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ నియమిస్తాడు
3) జమ్మూకశ్మీర్ లడక్‌లకు ఉమ్మడి హైకోర్టు ఉంటుంది
4) పై వాక్యాలన్నీ సరైనవే

**17. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం గురించి సరైనది?**
1) జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు ఖర్చులను జనాభా ప్రాతిపదికన భరిస్తాయి
2) జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్వకేట్ జనరల్ నియమిస్తాడు
3) లెఫ్టినెంట్ గవర్నర్ ముఖ్య న్యాయ సలహాదారునిగా వ్యవహరిస్తాడు
4) పైవన్నీ సరైనవే

**18. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం గురించి సరైనది?**
1) లెఫ్టినెంట్ గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు
2) లెఫ్టినెంట్ గవర్నర్ రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకు మాత్రమే పదవిలో ఉంటాడు
3) పాండిచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి వర్తించే 239A అధికరణ ఈ ప్రాంతానికి విస్తరించారు
4) పైవన్నీ సరైనవే

**19. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం గురించి సరికానిది?**
1) జమ్మూకశ్మీర్ నుంచి 4 రాజ్యసభ సభ్యులు ఎన్నికవుతారు
2) జమ్మూకశ్మీర్ నుంచి ఆరుగురు లోక్‌సభ సభ్యులు ఎన్నికవుతారు
3) జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక పబ్లిక్ కమిషన్ ఉంటుంది
4) 14వ భాగంలో రాజ్యాంగంలో పేర్కొన్న విషయం ఈ ప్రాంతానికి వర్తిస్తుంది

**20. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి సరైనది?**
1) రాష్ట్రపతి అనుమతితో జమ్మూకశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లడఖ్ ప్రాంతానికి కూడా సేవలందించవచ్చు
2) 356 నిబంధన జమ్మూకశ్మీర్‌కు కూడా వర్తిస్తుంది.
3) జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక కాగ్ ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

**21. కిందివాటిలో సరికానిది?**
1) కేంద్ర ప్రభుత్వ చట్టాలన్నీ జమ్మూకశ్మీర్, లడఖ్‌లకు వర్తిస్తాయి.
2) దాదాపు 108 చట్టాలు వర్తిస్తాయి
3) గతంలో 153 చట్టాలను రద్దు చేశారు
4) కొన్నింటిని సవరించారు

**22. కిందివాటిలో సరికానిది?**
1) 35A ప్రకరణను 1934లో రద్దు చేశారు
2) రాజ్యాంగంలో ఏదైనా చేర్చాలన్నా, తొలగించాలన్నా 368 ప్రకరణ ద్వారా సాధ్యమవుతుంది
3) 370(1)(d) 1970లో చేర్చారు.
4) 1961లో పురాన్‌లాల్ లకన్‌పాల్ Vs ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ధర్మాసనం ముందుకు వచ్చింది

**23. 370వ అధికరణంలోని అంశాలు రద్దు కావడంతో ఏ నిబంధనలోని అధికరణలు ఉపసంహరించబడతాయి?**
1) 35ఎ 2) 36ఎ
3) 37ఎ 4) 48ఎ




**24. సలహా సంఘం నియామకం గురించి సరైనది**
1) జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ తర్వాత అన్ని అంశాలు 90 రోజుల్లో రద్దవుతాయి.
2) ఈ కమిటీ 6 నెలల్లో తన నివేదికను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అందించాలి
3) లెఫ్టినెంట్ గవర్నర్ నివేదిక వచ్చిన నెలరోజుల్లో లెఫ్టినెంట్ గవర్నర్ చర్యలు తీసుకోవాలి 4) పైవన్నీ సరైనవే

**25. కిందివాటిలో సరైనవి.**
1) 10వ షెడ్యూల్‌లోని పార్టీ ఫిరాయింపుల చట్టం జమ్మూకశ్మీర్‌కు కూడా వర్తిస్తుంది
2) ఆస్తిహక్కు ప్రాథమిక హక్కుగా రద్దుచేశారు
3) జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక పథకం ఉండదు
4) పైవన్నీ సరైనవే

**26. లడఖ్ గురించి సరైనవి?**
1) లడఖ్ ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతం
2) దీనికి శాసనసభ లేదు
3) ఇది సాధారణ కేంద్రపాలిత ప్రాంతం
4) పైవన్నీ సరైనవే

**27. లడఖ్ గురించి సరైనది?**
1) దీనికి అధిపతిని లెఫ్టినెంట్ గవర్నర్ అంటారు
2) లెఫ్టినెంట్ గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు
3) దీనికి రాష్ట్రపతి 204వ అధికరణ ప్రకారం ఆదేశాలను జారీ చేస్తారు
4) పైవన్నీ సరైనవే

**28. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
1) జాతీయ మానవ హక్కుల కమిషన్, హక్కుల రక్షణ కర్తగా పనిచేస్తుంది
2) ఈ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉంటుంది
3) ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటుంది
4) స్వతంత్రంగా దర్యాప్తు చేస్తుంది
1) 1, 2, 3, 4 2) 1, 2, 4
3) 1, 2, 3 4) 3, 4

**29. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఎక్కువగా వస్తున్న ఫిర్యాదులు?**
1) వరకట్న వేధింపులు
2) బాలల హక్కుల ఉల్లంఘన
3) పోలీసుల అతి ప్రవర్తన
4) ప్రభుత్వ అధికారుల అలసత్వం

**30. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌కు సంబంధించి సరికానిది?**
1) తన నివేదికను పార్లమెంటుకు సమర్పిస్తుంది
2) పార్లమెంటు స్వయం ప్రతిపత్తి ఉన్న సంస్థ
3) స్వతంత్ర, స్వయం ప్రతిపత్తి ఉన్న సంస్థ
4) వీరి జీతభత్యాలు యూపీఎస్సీ చైర్మన్‌తో సమానంగా ఉంటాయి.

**31. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
ఎ) సెంట్రల్ విజిలెన్స్ కమిషన్
బి) లోక్‌పాల్
సి) సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్
డి) స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్
1) ఎ, సి, డి 2) ఎ, డి
3) సి, డి 4) బి, సి, డి

**32. కింది ఏ కమిషన్ల పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుంది.**
1) జాతీయ మహిళా కమిషన్
2) జాతీయ మైనారిటీ కమిషన్
3) జాతీయ సఫాయి కర్మచారి కమిషన్
4) పైవన్నీ

**33. కిందివాటిలో సరైనది.**
1) కేంద్రస్థాయిలో అవినీతిని అరికట్టడానికి అతి ముఖ్యమైన ఏజెన్సీ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్
2) 1964లో కె. సంతానం కమిటీ దీన్ని సూచించింది
3) ప్రస్తుతం కేంద్ర విజిలెన్స్ కమిషన్ చట్టపర సంస్థ 4) పైవన్నీ సరైనవే

**34. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఎవరు తొలగిస్తారు?**
1) పార్లమెంటు తీర్మానం మేరకు రాష్ట్రపతి
2) సుప్రీంకోర్టు సలహా మేరకు రాష్ట్రపతి
3) కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు రాష్ట్రపతి
4) పైవేవీకాదు

**35. కిందివాటిలో సరైనది?**
1) కేంద్ర విజిలెన్స్ కమిషన్ బహుళ సభ్య సంస్థ
2) ఇందులోని కమిషనర్ రాష్ట్రపతి అధికార ముద్ర ద్వారా నియమించబడతారు
3) వీరి ఎంపిక కమిటీకి ప్రధాన మంత్రి చైర్మన్‌గా ఉంటారు
4) పైవన్నీ సరైనవే

**36. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ పరిధిలోకి రాని వారు?**
1) అఖిలభారత సర్వీసు ఉద్యోగులు
2) కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు
3) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సీనియర్ ఉద్యోగులు
4) పైఎవరూ కాదు

**37. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఏ హోదాలో ఉంది?**
1) రాజ్యాంగ హోదా
2) డిజిగ్నేటెడ్ ఏజెన్సీ హోదా
3) క్వాజీ జ్యుడీషియల్ హోదా
4) 2 ,3

**38. కేంద్ర విజిలెన్స్ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?**
1) రాష్ట్రపతి 2) కేంద్ర ప్రభుత్వం
3) పార్లమెంటు 4) కేంద్ర హోంశాఖ

**39. కేంద్ర విజిలెన్స్ కమిషనర్ తొలగింపునకు కారణాలు**
1) దివాలా తీయడం
2) నేరారోపణ రుజువు కావడం
3) లాభదాయక పదవులు చేపట్టడం
4) పైవన్నీ

**40. కేంద్ర విజిలెన్స్ కమిషన్ విధి కానిది?**
1) ఢిల్లీ స్పెషల్ పోలీసు వ్యవస్థకు విధి విధానాలు సూచించడం
2) ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిపై విచారణ చేయడం
3) సీబీఐ డైరెక్టర్ నియామకంలో సలహా ఇవ్వడం
4) తప్పు చేసిన ఉద్యోగులపై శిక్షలను ఖరారు చేయడం

**41. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు**
1) లోకాయుక్త పరిధిలోకి రారు
2) లోకాయుక్త పరిధిలోకి వస్తారు
3) గవర్నర్ అనుమతితో విచారణ
4) చట్టంలో ఎలాంటి ప్రస్తావన లేదు

**42. కింది కారణం వల్ల లోక్‌పాల్ బిల్లు ఆమోదం పొందలేదు?**
1) ప్రధానమంత్రిని ఎం.పి.లను బిల్లు పరిధిలోకి తేవడం
2) స్వతంత్ర విచారణ వ్యవస్థను ఏర్పాటు చేయడం
3) న్యాయవ్యవస్థను దీని పరిధిలోకి తీసుకురావడం 4) పైవన్నీ

**43. కిందివాటిలో అంబుడ్స్‌మన్ తరహా వ్యవస్థను భారతదేశంలో ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ?**
1) సంతానం కమిటీ
2) మొదటి పాలనా సంస్కరణల సంఘం
3) రెండో పాలనా సంస్కరణల సంఘం
4) పైవన్నీ

**44. భారతదేశంలో అంబుడ్స్‌మన్ వ్యవస్థను మొదటిసారిగా సూచించిన కమిషన్?**
1) పాలనా సంస్కరణ సంఘం -1966
2) పాలనా సంస్కరణ సంఘం- 2007
3) రాజ్యాంగ జాతీయ సమీక్ష కమిషన్ – 2000 4) పైవేవీకావు

**45. స్కాండినేవియన్ దేశాలు అంటే?**
1) స్వీడన్, డెన్మార్క్
2) ఫిన్లాండ్, నార్వే
3) స్పెయిన్, పోలాండ్ 4) 1, 2

**46. మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం ఏ వ్యవస్థను రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించింది?**
1) లోక్‌పాల్ 2) లోకాయుక్త
3) అంబుడ్స్‌మన్
4) పౌరసేవల నివారణ సంఘం

**47. పౌరసేవల నివారణ కోసం ప్రజా ప్రతినిధుల తరుపున పనిచేసే వ్యవస్థను ఈ విధంగా పిలుస్తారు?**
1) పౌరసేవల నివారణ సంఘం
2) స్కాండినేవియన్ ఏజెన్సీ
3) అంబుడ్స్‌మన్ 1, 3

**48. నీతి ఆయోగ్ రెండో సీఈవో?**
1) అరవింద్ పనగారియా
2) అమితాబ్‌కాంత్
3) సింధుశ్రీ కుల్లర్ 4) సారస్వత్

**49. కిందివాటిలో నీతి ఆయోగ్ విధి కానిది?**
1) నూతన ఆలోచనల బాండాగారంగా వ్యవహరించడం
2) సహకార సమాఖ్యను రూపొందించడం
3) వివిధ పథకాల అమలుకు నిధులు కేటాయించడం 4) పైవన్నీ

**50. ప్రస్తుతం నీతి ఆయోగ్ పాలకమండలిలో ఏ కేంద్రపాలిత ప్రాంత లెఫ్టినెంట్ గవర్నర్ సభ్యుడిగా ఉన్నాడు**
1) లక్షదీవులు
2) అండమాన్ నికోబార్ దీవులు
3) ఢిల్లీ 4) పుదుచ్చేరి

**51. కింది ఏ సంస్థలు సమాచార హక్కు కిందకి రావు?**
1) కేంద్ర నిఘా సంస్థలు
2) కేంద్ర సాయుధ బలగాలు
3) రెవెన్యూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్
4) పైవన్నీ

**52. కిందివాటిలో సరైనది?**
1) సాధారణ సమాచారాన్ని 30 రోజుల్లోపల ఇవ్వాలి
2) వ్యక్తిగత స్వేచ్ఛకు, జీవించే స్వేచ్ఛకు సంబంధించిన సమాచారాన్ని 48 గంటల లోపు ఇవ్వాలి
3) మూడోవ్యక్తి ప్రయోజనాలు ఇమిడి ఉంటే 40 రోజుల లోపల సమాచారాన్ని ఇవ్వాలి
4) పైవన్నీ సరైనవే

**53. కిందివాటిలో సరైనది?**
1) ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక పర్యాయాలు రాష్ట్రపతి పాలన విధించారు
2) ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్రపతి పాలన అస్సలు విధించలేదు
3) అతి ఎక్కువ కాలం పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించారు 4) పైవన్నీ సరైనవే

**54. కిందివాటిలో సరైనది**
1) జాతీయ అత్యవసర పరిస్థితి – గరిష్ఠ కాలపరిమితి
2) ఆర్థిక అత్యవసరం పరిస్థితి – గరిష్ఠకాల పరిమితి
3) రాష్ట్రపతి పాలన – సాధారణంగా ఒక సంవత్సరం గరిష్ఠ కాలపరిమితి
4) పైవన్నీ సరైనవే

**55. ఒక పర్యాయం విధిస్తే పదేపదే పొడిగించాల్సిన అవసరం లేని అత్యవసర పరిస్థితి ఏది?**
1) జాతీయ అత్యవసర పరిస్థితి
2) రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితి
3) ఆర్థిక అత్యవసర పరిస్థితి
4) పైవేవీకాదు

**56. కిందివాటిలో ఏది సరిగా జతపరచలేదు?**
1) రాష్ట్రపతి పాలన – భారత ప్రభుత్వ చట్టం -1935
2) ఆర్థిక అత్యవసర పరిస్థితి – స్వీడన్
3) జాతీయ అత్యవసర పరిస్థితి– జర్మనీ
4) అత్యవసర అధికారాలు – విశిష్ట సమాఖ్య

**57. కిందివాటిలో సరైనవి?**
1) సివిల్ సర్వీసులు – బ్రిటిష్ వారి వారసత్వం
2) అఖిలభారత సర్వీసులు- భారతీయ సృష్టి
3) పబ్లిక్ సర్వీసులకు సంబంధించి రాజ్యాంగంలో స్పష్టమైన ప్రస్తావన ఉంది
4) పైవన్నీ సరైనవే

**58. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి.**
1) పబ్లిక్ సర్వీసుల నియాయకాలకు సంబంధించి సంబంధిత శాసన సభలు చట్టాలను రూపొందిస్తాయి
2) పబ్లిక్ సర్వీసుల నియామకాలకు సంబంధించి రాజ్యాంగంలో స్పష్టమైన ప్రకరణలు లేవు
3) పైరెండూ సరైనవి
4) పై రెండూ సరికావు

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 16-4 | 17-4 | 18-4 | 19-2 |
| 20-4 | 21-2 | 22-3 | 23-1 |
| 24-4 | 25-4 | 26-4 | 27-4 |
| 28-2 | 29-3 | 30-1 | 31-1 |
| 32-4 | 33-4 | 34-2 | 35-4 |
| 36-4 | 37-4 | 38-1 | 39-4 |
| 40-4 | 41-2 | 42-1 | 43-4 |
| 44-1 | 45-4 | 46-2 | 47-4 |
| 48-2 | 49-3 | 50-1 | 51-4 |
| 52-4 | 53-4 | 54-4 | 55-3 |
| 56-2 | 57-4 | 58-3 | |

**ఆంజనేయులు**
**ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్**